జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
సోమవారం, మే 06, 2024 పేజీలు : 5



## పారదర్శకంగా ధాన్యం కొనుగోలు చేపట్టాలి

**అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్**

**కోతలు లేకుండా రైస్ మిల్లుల వద్ద ధాన్యం దిగుబడి**

పెద్దపల్లి ప్రతినిధి, (ప్రజా జ్యోతి), మే -04: ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చిన నాణ్యమైన ధాన్యాన్ని పారదర్శకంగా కొనుగోలు చేయాలని, ఎటువంటి అవకతవకలకు పాల్పడవద్దని అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో ధాన్యం కొనుగోలు ప్రక్రియపై సంబంధిత అధికారులతో మిగతా 2లో..



- ఆదివారం 20 వేల మందితో ఆత్మీయ సమ్మేళనం
- ప్రత్యక్షంగా కేసీఆర్‌ని కలిసి పరవశించిపోయిన కార్యకర్తలు
- కేసీఆర్ స్పీచ్ కి సబ ప్రాంగణంలో సీటీలు, కేరింతలు
- రైతుబంధు, దళిత బంధు పథకాలు దేశానికే ఆదర్శం.
- హుజురాబాద్ లో దళితులు సంపన్నులు
- ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి దమ్మున్న నాయకుడు
- వీణవంక ఆత్మీయ సమ్మేళనంలో మాజీ సీఎం కేసీఆర్ వ్యాఖ్యలు

### అసెంబ్లీ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా

# గెలిచేది బీఆర్ఎస్

**శనివారం రాత్రి 12గంటలకు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి నివాసానికి చేరుకున్న అధినేత..**

జమ్మికుంట, మే 5 ( ప్రజా జ్యోతి): బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ శనివారం రాత్రి హుజూరాబాద్ నియోజకవర్గంలోని వీణవంకకు చేరుకున్నారు. మంచిర్యాల రోడ్ షో ముగించుకొని.. రోడ్డు మార్గాన రాత్రి 12గంటల తర్వాత మండలకేంద్రానికి వచ్చారు. స్థానిక ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి నివాసంలో బస చేశారు. అప్పటికే తెలంగాణ మొదటి ముఖ్యమంత్రి కేసీఆర్ రాక కోసం వేలమంది వేచి చూశారు.. అంత రాత్రి వేళల్లో కూడా హాజరైన అభిమానులను,కార్యకర్తలను,నాయకులను ఆప్యాయంగా పాలకరిస్తూ ప్రత్యక్షంగా మాట్లాడుతుంటే పరవశించి పోయారు..సెల్ఫీలకు ఫోటాలకు అందరూ లైన్ కట్టారు..అంత రాత్రి వేళల్లో కూడా కేసీఆర్ రోడ్డు షో బస్ యాత్ర లో అలిసిపోకుండా వారితో మమేకమై పోవడం అతని గొప్పతనానికి నిదర్శనంగా నాయకులు కార్యకర్తలు ప్రజలు కొనియాడుతున్నారు..

**20 వేల మంది పార్టీ శ్రేణులతో ఆత్మీయ సమ్మేళనం :**

ఆదివారం మధ్యాహ్నం 2గంటలకు ఎమ్మెల్యే ఇంటి ఆవరణలో హుజురాబాద్ నియోజకవర్గ స్థాయిలో 20 వేల మంది పార్టీ శ్రేణులతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. హుజురాబాద్ నియోజకవర్గ మిగతా 2లో..

## నమ్మించి గొంతు కోసే రకం కేసీఆర్



- మళ్లీ డ్రామాలాడి ఓట్లు దండుకునేందుకు మీ ముందుకొస్తున్నడు..
- 10 ఏళ్లలో కేసీఆర్ చేసిన మోసాలను గుర్తు చేసుకోండి..
- సోషల్ మీడియా ద్వారా సోకాల్డ్ మేధావులతో కేసీఆర్ చేయిస్తున్న ప్రచారాన్ని నమ్మకండి..
- కాంట్రాక్టర్లకు వేల కోట్ల బిల్లులు చెల్లించేందుకు, ఢిల్లీకి కప్పం కట్టేందుకు డబ్బులిస్తున్న కాంగ్రెస్
- 6 గ్యారంటీలను అమలు చేసేందుకు డబ్బుల్లేవనడం సిగ్గు చేటు..
- రెండు పార్టీలను బొంద పెట్టండి..
- బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్..
- కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో వాకర్స్ ను కలిసి ఓట్లు అభ్యర్థించిన బండి సంజయ్..
- మా మద్దతు మీకేనంటూ... మోదీయే మళ్లీ ప్రధాని కావాలంటున్న వాకర్స్..

ప్రజాజ్యోతి,కరీంనగర్ బ్యూరో: ''నమ్మించి గొంతు కోసే రకం కేసీఆర్. మళ్లీ డ్రామాలాడి ఓట్లు దండుకునేందుకు మీ ముందుకొస్తున్నడు. అడ్డం పొడుగు మాటలు మాట్లాడి... అరచేతిలో వైకుంఠం చూపే హామీలతో ఊరించి ఊరించి మాట్లాడుతూ ఓట్లు దండుకునేందుకు సిద్దమైండు. రాష్ట్ర ప్రజలకు, కరీంనగర్ ప్రజలకు విజ్ఞప్తి చేసేదొక్కటే. 10 ఏళ్లలో కేసీఆర్ చేసిన మిగతా 2లో..



### రాబోవు పార్లమెంటు ఎన్నికల్లో

## కాంగ్రెస్ ను గెలిపించాలి

- 16 కులాలకు కాంగ్రెస్ కార్పొరేషన్లు ఏర్పాటు
- ప్రభుత్వ విప్, శాసనసభ్యులు ఆది శ్రీనివాస్
- మేర కులస్తుల ఆత్మీయ సమ్మేళనంలో ఆది శ్రీనివాస్

వేములవాడ, మే 5, (ప్రజాజ్యోతి): వేములవాడ పట్టణంలోని తెలంగాణ మేరు సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రాష్ట్ర స్థాయి మేరు కులస్తుల ఆత్మీయ సమ్మేళనం లో ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. గత ప్రభుత్వం వారు తమను ఏ మాత్రం పటించుకోలేదని, అసలు మా కులం ఒకటి ఉందనీ కూడా వారు గుర్తించాలేదన్నారు. మేరు మిగతా 2లో..



## రాబోవు పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ ను గెలిపించాలి

మొదటిపేజీ తరువాయి..
కులస్తులకు కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, అందుకు సహకరించిన ప్రభుత్వ విప్ కు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట స్థాయి మేరు కులస్తుల ఆత్మీయ సమ్మేళనానికి ఆహ్వానించిన కుల పెద్దలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబించిన బిఆర్ఎస్ పార్టీని ఎలాగైతే పక్కన పెట్టారో దేశంలో కూడా బిజెపిని పక్కన పెట్టాలని అందులో మీ భాగస్వామ్యం కావాలన్నారు. రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వంలో అన్ని వర్గాల వారికి సమన్యాయం చేస్తూ ముందుకు పోతున్నామని అందులో భాగంగా రాష్ట్రంలోని 16 కులాలకు కార్పొరేషన్ ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. దేశంలో ప్రజల స్థితిగతులను వారి జీవన విధానాలను పరిశీలించడానికి భారత్ జోడో యాత్రా చేశారు. దేశంలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కుల గణన చేపడుతూ ఎవరెంత వారికి అంత అనే నినాదంతో ముందుకు పోతూన్నాం అన్నారు. దేశ సంపాదనను బిజెపి ప్రభుత్వం కొంతమందికే పంచి పెడుతుంది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం చేస్తాం అన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తోడ్పాటు నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్,రాష్ట్ర మీరు జేఏసీ చైర్మన్ మునిగల రాము, మేరు సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు ఓదెల శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు మంతెన దుర్గేశ్, మోతే అనిల్, శంకర్ ,సాయి కృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా ధాన్యం కొనుగోలు చేపట్టాలి



మొదటిపేజీ తరువాయి..
సమీక్షించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో భారత ఆహార సంస్థ నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలను తూచ తప్పకుండా పాటించాలని నాణ్యమైన ధాన్యాన్ని పూర్తి స్థాయిలో మద్దతు ధరపై రైతుల వద్ద నుంచి కొనుగోలు చేయాలని, అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. రైస్ మిల్లర్లు ఎటువంటి కోత లేకుండా ధాన్యం దిగుమతి చేసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా సహకార అధికారి శ్రీమాల, జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, కొనుగోలు కేంద్రం సెంటర్ ఇంచార్జ్ లు, సిఓ లు, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## వేడుకగా లక్ష్మినరసింహస్వామి కళ్యాణం



కథలాపూర్, మే 5(ప్రజాజ్యోతి): మండలంలోని భూషణావుపేట గ్రామంలో లక్ష్మీ నరసింహస్వామి, అమ్మవార్ల కళ్యాణం ఆదివారం వేడుకగా జరిగింది. వేదపండితుల మంత్రోచ్చారణలు, మంగళ వాయి ద్యాలు, గోవిందనామస్మరణల నడుమ కన్నుల పండువగా వివాహ వేడుకలు కొనసాగాయి. ఈ నేపథ్యంలో స్వామి, అమ్మవార్లను వివిధ పుష్పాలు, స్వర్ణాభరణలతో అలంకరించారు. కళ్యాణంలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు.

# అసెంబ్లీ ఎన్నికలు ఎప్పుడు వచ్చినాగెలిచేది బీఆర్ఎస్

మొదటిపేజీ తరువాయి..
ప్రజల ఆత్మీయ సమ్మేళనంలో బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ పాల్గొన్నారు. ఆయనతో పాటు ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే రసమయి, కరీంనగర్ ఎంపీ అభ్యర్థి వినోద్ కుమార్ కూడా ఉన్నారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ.. తెలంగాణ రాక ముందు ఆంధ్రా పేపర్లు ఉద్యమాన్ని కింద మీద చేశారని ఆరోపించారు. హుజురాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి దమ్మున్న నాయకుడని నేటి యువతకు కౌశిక్ రెడ్డి ఆదర్శంగా నిలుస్తున్నాడని ఇలాంటి ఎమ్మెల్యేను గెలిపించిన హుజురాబాద్ ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నాడు. రాబోయే రోజుల్లో టిఆర్ఎస్ పార్టీకి పూర్వ వైభవం వస్తుందని కాంగ్రెస్ పార్టీ పాలనలో రాష్ట్రం అధోగతి పాలవుతుందని సాగునీరు లేక తాగునీరు లేక ప్రజలు గోస పడుతున్నారని కేసీఆర్ అన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చినమని ఆయన తెలిపారు. ప్రపంచంలో రైతు బంధు పథకాన్ని తెలంగాణలో ప్రవేశపెట్టడం దానిని మిగతా రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకోవడం అది మన గర్వించదగ్గ విషయమని కేసీఆర్ అన్నారు. ఎన్నో సంవత్సరాలుగా నిరుపేద కుటుంబాలుగా జీవిస్తున్న దళితులకు దళిత బంధు పథకాన్ని ఈ హుజురాబాద్ నియోజకవర్గం నుండి ప్రవేశపెట్టి దళితులను ధనవంతులను చేశానని కేసీఆర్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. దళిత బంధు పథకం అమలు చేయడం ఏ రాష్ట్రానికి సాధ్యం కాలేదని అది ఒక తెలంగాణకే సాధ్యమైందని దళితులందరినీ ధనవంతులను చేయాలనే సదుద్దేశంతో ఈ పథకానికి శ్రీకారం చుట్టానని కేసీఆర్ అన్నారు. . మళ్ళీ అధికారంలోకి వస్తే రైతు బంధు మరో వెయ్యి పెంచుదాం అనుకున్నామని కేసీఆర్ తెలిపారు. దళిత బంధు పథకంతో తెలంగాణ లోనే హుజూరాబాద్ లో దళితులు సంపన్నులు అయ్యారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ హయాంలో పీఎం



నరేంద్ర మోడీ కూడా అసూయ పడే పెట్టుబడులు వచ్చాయన్నారు. నాలుగైదు నెలల్లో ప్రజల్లో వ్యతిరేకత వచ్చిన ప్రభుత్వం కోసవెల్లె పరిస్థితి లేదని విమర్శించారు.

**అసెంబ్లీ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా గెలిచేది బీఆర్ఎస్**

తెలంగాణ లో అసెంబ్లీ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా మళ్ళీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని కేసీఆర్ తెలిపారు. ఇంత తొందర వ్యవస్థ ట్రాక్ ఎందుకు తప్పింది ఇప్పుడున్న కాంగ్రెస్ నాయకుల ఫలితమేనని ఆరోపించారు. గోదావరి నీళ్లు కర్ణాటకకు ఇస్తా అన్న ఇప్పుడున్న ముఖ్యమంత్రి సప్పుడు చేయడం లేదని దుయ్యబట్టారు. తెలంగాణలో బిఆర్ఎస్ ప్రభుత్వం లేనందుకు కేంద్రంలో మన ఎంపీలను గెలిపించండని కేసీఆర్ కోరారు. గతంలో ఉన్న కరీంనగర్ ఎంపీ తమలపాకు నమలడం తిట్ల పురాణం తప్పితే చేసిందేమీ లేదని విమర్శించారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో విద్యావేత్త,అడ్వాకేట్ మీ అందరికీ సుపరిచితుడు బోయినపల్లి వినోద్ కుమార్ ను ఎంపీ అభ్యర్థిగా మీ ముందుకు తీసుకువచ్చానని కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో వినోద్ కుమార్ ను గెలిపించి పార్లమెంటుకు పంపించాలని ఆయన కోరారు. బోయినపల్లి వినోద్ కుమార్ గెలిస్తేనే పార్లమెంటులో తెలంగాణకు రావలసిన నిధులు హక్కులను కొట్లాడి తీసుకువచ్చే దమ్మున్న నాయకుడని వినోద్ కుమార్ ని భారీ మెజార్టీతో గెలిపించాలని అప్పుడు హుజురాబాద్ నియోజకవర్గం మళ్లీ వచ్చి కార్యకర్తలను ప్రజలందరితో కలిసి



పండుగ చేసుకొందామని కేసీఆర్ తెలిపారు. తెలంగాణ పునర్ నిర్మాణ ప్రక్రియ ఇంకా మిగిలి ఉందని ఇంకా చేయాల్సింది ఎంతో ఉందని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లో ప్రజల్లో కాంగ్రెస్ పార్టీపై వ్యతిరేకత వచ్చిందని భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ పూర్తి స్థాయిలో పాలన అందించలేకపోతుందని కేసీఆర్ అన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా అధికారం మళ్లీ టిఆర్ఎస్ పార్టీకే దక్కుతుందని ఇందులో ఎలాంటి సందేహం అవసరం లేదని టిఆర్ఎస్ పార్టీకి కార్యకర్తలు అండదండలు పుష్కలంగా ఉన్నాయని అన్నారు.బస్సు యాత్రకు వచ్చిన ఆదరణ చూసి 48 గంటలు తన ప్రచారం ఆపారన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి తో పాటు ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, కరీంనగర్ జెడ్పీ చైర్ పర్సన్ కనుమల్ల విజయ– గణపతి, టిఆర్ఎస్వి రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, కరీంనగర్ జిల్లా కేడీసీసీ బ్యాంక్ వైస్ చైర్మన్ పింగళి రమేష్, వీణవంక ఎంపీపీ ముసిపట్ల రేణుక –తిరుపతిరెడ్డి,ఇల్లందకుంట ఎంపీపీ సరిగొమ్ముల పావని– వెంకటేష్,వైస్ ఎంపీపీ రాయిశెట్టి లతా– శ్రీనివాస్, జెడ్పిటిసి మాడ వనమాల సాధవరెడ్డి, జమ్మికుంట హుజరాబాద్ మున్సిపాలిటీ చైర్మన్లు తక్కలపల్లి రాజేశ్వరరావు, గందె రాధిక– శ్రీనివాస్ తో పాటు పలువురు కౌన్సిలర్లు మాజీ సర్పంచులు ఎంపీటీసీలు వార్డు సభ్యులు,సుమారు 20000 మంది కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నమ్మించి గొంతు కోసే రకం కేసీఆర్

మొదటిపేజీ తరువాయి..
మోసాలను, పాపాలను గుర్తు చేసుకోండి. రైతులు, నిరుద్యోగులు, విద్యార్థులు, ఉద్యోగ, ఉపాధ్యాయులుసహా అన్ని వర్గాలను రాచిరంపాన పెట్టిన సంఘటనలను, ప్రశ్నించే గొంతులను నులిమి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన విషయాన్ని గుర్తు చేసుకోండి. అదే సమయంలో కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీల అమలు పేరుతో చేసిన మోసాన్ని స్మరించుకోండి... రెండు పార్టీలను బొందపెట్టి గుణపాఠం చెప్పండి'' అని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ రాష్ట్ర ప్రజలను కోరారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బండి సంజయ్ ఆదివారం ఉదయం 6 గంటలకు కరీంనగర్ లోని అంబేద్కర్ స్టేడియానికి విచ్చేసి వాకర్స్ ను కలిశారు. మోదీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలతోపాటు కరీంనగర్ పార్లమెంట్ అభివృద్ధి కోసం చేసిన క్రుషిని వివరిస్తూ ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ ను కలిసేందుకు, ఫోటోలు దిగేందుకు వాకర్స్ పోటీ పడ్డారు. మళ్లీ మోదీయే ప్రధాని కావాలన్నదే తమ అభిమతమని, బీజేపీకే మద్దతిస్తామని బాహాటంగానే వాకర్స్ ప్రకటించారు. తెలంగాణ ప్రజల పక్షాన, కరీంనగర్ కోసం బండి సంజయ్ ఎన్నో పోరాటాలు చేశారని, బండి సంజయ్ ను బంపర్ మెజారిటీతో గెలిపిస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారందరికీ క్రుతజ్ఞతలు తెలిపిన బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా అంబేద్కర్ స్టేడియంలో వాకర్స్ ను కలిసి మోదీ ప్రభుత్వం చేసిన అభివ్రుద్ధి, సంక్షేమ పథకాలతోపాటు కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఎంపీగా చేసిన అభివృద్ధి,ఖర్చు చేసిన నిధులను వివరిస్తూ ఓట్లు అభ్యర్ధిస్తున్నాను.వాకర్స్ అంతా మోదీకి ఓటేస్తామని, నన్ను ఎంపీంగా గెలిపిస్తామని చెప్పడం సంతోషంగా ఉంది. కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారంటీలపై ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకత వస్తుండటంతో..బీఆర్ఎస్



పార్టీ అధినేత కేసీఆర్ మళ్లీ వంచించి ఓట్లేయించుకునేందుకు కుట్రలు చేస్తున్నడు.. కొంతమంది సోకాల్డ్ మేధావులతో సోషల్ మీడియా ద్వారా కేసీఆరే బెటర్ అనేలా ప్రచారం చేస్తూ ప్రజలను నమ్మించే ప్రయత్నం చేయిస్తున్నారు.ఒక్కసారి కేసీఆర్ చేసిన మోసాలను గుర్తుంచుకోండి. నమ్మించి గొంతు కోసే రకం కేసీఆర్. రైతులు పంట నష్టపోతే పరిహారం ఇవ్వని దుర్మార్గుడు కేసీఆర్. వడ్ల కుప్పలపై గుండె పగిలి చనిపోతే స్పందించలేదు. గత ఎన్నికలకు ముందు కూడా ఎకరాకు రూ.10 వేలు ఇస్తానని హామీ ఇచ్చి మోసం చేసిండు.. ఇక్కడి రైతులను ఆదుకోకుండా పంజాబ్ పోయి అక్కడి రైతులకు పైసలిచ్చి ప్రచారం చేసుకున్నడు.. తెలంగాణను ఏటీఎంగా వాడుకున్నడు. కుటుంబానికి వేల కోట్ల రూపాయలు దోచిపెట్టిండు.. విద్యార్థుల ఆత్మహత్యలకు కారకుడైండు. నిరుద్యోగులు బతుకులతో చెలగాటమాడిండు. టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీ చేయించి 30 లక్షల నిరుద్యోగుల బతుకులను రోడ్డున పడేసిండు... ప్రశ్నిస్తే లాఠీలతో కొట్టించిండు. అరెస్టులు, కేసులు, జైళ్లతో నానా గోస పెట్టిండు... చివరకు ఫోన్ ట్యాపింగ్ తో భార్యాభర్తలు ఫోన్లు కూడా మాట్లాడలేని తీసుకొచ్చిండు. చివరకు ఫీజు రీయంబర్స్ మెంట్, ఆరోగ్య శ్రీ బకాయిలివ్వకుండా విద్యార్థులను, ప్రజలను నానా గోస పెట్టిండు.. కబ్జాలు, దోపిడీ, అరాచకాలతో ప్రజల బతుకులను నాశనం చేసిండు.. ఇంకా ఏ ముఖం పెట్టుకుని కేసీఆర్ ఓట్లు అడగడానికి వస్తున్నారో సమాధానం చెప్పాలి. ఏపీకి పోయి రోజా పెట్టిన చేపల పులుసు తిని క్రిష్ణా నీటిని దోచిపెట్టిండు. ప్రజలు కేసీఆర్ మోసాలను, బీఆర్ఎస్ అభ్యర్థుల దుష్ప్రచారాన్ని నమ్మొద్దని కోరుతున్నా తెలిపారు. కరీంనగర్ లో కాంగ్రెస్ నేతలు అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీలను పూర్తిగా విస్మరించి మళ్లీ ఓట్ల కోసం డ్రామాలాడుతున్నరు. కాంగ్రెస్ అనుకూల కాంట్రాకర్లకు వేల కోట్ల బిల్లులు చెల్లించడానికి నిధులుంటాయి. ఢిల్లీకి కప్పం కట్టడానికి నిధులుంటాయి. తెలంగాణ సొమ్మును దేశవ్యాప్తంగా ఎన్నికల ప్రచారానికి ఉపయోగించడానికి డబ్బులుంటాయి. కానీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడానికి డబ్బుల్లేవంటారా? పార్లమెంట్ ఎన్నికల్లో ఫోన్ ట్యాపింగ్ ప్రధాన నిందితుడు పంపే సొమ్ముతో కరీంనగర్ లో కార్పొరేటర్లను, ప్రజాప్రతినిధులు కొంటున్నరు. అందుకోసం ఆ నిందితుడు వియ్యంకుడితో కలిసి ఓ వ్యాపారవేత్త, మాజీ ప్రజాపత్రినిధి కార్పోరేటర్లను, ప్రజాప్రతినిధులను కొంటున్నారు. కబ్జాలు చేసి వాళ్ల మాదిరిగానే ఫోన్ ట్యాపింగ్ నిందితులంతా అరెస్ట్ కావడం తథ్యం. పొరపాటున ఎవరైనా పైసలు తీసుకుంటే...వారు కూడా ఇబ్బందుల్లో పడతారు. నోటీసులొస్తాయి.. ఆలోచించి ఓటేయాలని కోరుతున్నా. మోసాలు, దోపిడీలు చేస్తూ ఓట్లు అడగడానికి వస్తున్న కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలను బొందపెట్టాలని విజ్ఞప్తి చేస్తున్నా తెలియజేశారు..





## బీఆర్ఎస్ నాయకుల విస్తృత ప్రచారం

కథలాపూర్, మే 5(ప్రజాజ్యోతి): బీఆర్ఎస్ ఎంపీఅభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ ను భారీమెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఆదివారం బొమ్మేన గ్రామంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. గ్రామంలో ఇంటింటి ప్రచారం చేపట్టి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ ఎంపీగా ఉన్న సమయంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ భారీ మెజార్టీతో గెలిపించాలని ఓట్లను అభ్యర్తిస్తూ ప్రచారం నిర్వహించారు. జెడ్పీటీసీ నాగం భూమయ్య, మాజీ మండల అధ్యక్షుడు కల్లెడ శంకర్, గుండారపు గంగాధర్, చెక్కపెల్లి రాజు, కదారి వెంకట్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఈ ఎన్నిక ధనవంతులకు పేదలకు జరుగుతున్న పోరాటం బిజెపి ఎంపీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్



కాల్వ శ్రీరాంపూర్ ,(ప్రజా జ్యోతి), మే 4: ఇప్పుడు జరగబోయే ఎంపీ ఎన్నిక పేదోడికి ధనవంతులకు జరుగుతున్న పోరాటమని బిజెపి పార్టీ ఎంపీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ అన్నారు కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో శనివారం రోజున ఇంటింటా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు బిజెపి పార్టీ అభ్యర్థిగా నాకు ఒకసారి అవకాశం ఇస్తే నరేంద్ర మోడీ సహకారంతో అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తా అని అన్నారు ఈ ఎన్నిక ధనవంతులకు పేదలకు జరుగుతున్న వర్గ పోరాటమని ఆయన అభివర్ణించారు ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ రాష్ట్ర కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ రావు రాష్ట్ర నాయకులు గొట్టేముక్కుల సురేష్ రెడ్డి బిజెపి పార్టీ మండల శాఖ అధ్యక్షుడు చిలువేరు సంపత్ కుమార్ బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

**పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి**



సుల్తానాబాద్ మే 5( ప్రజా జ్యోతి) పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా సుల్తానాబాద్ మండలం ఐతరాజ్ పల్లి గ్రామంలో దుబ్బపల్లి, భూపతిపూర్ ఐతరాజ్ పల్లి గ్రామాలలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించి కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసిన మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి.బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ భారీ మెజారిటీ తో గెలిపించే ధ్యేయంగా పని చేయాలన్నారు...కాంగ్రెస్ పార్టీ చెప్పిన ఆరు గ్యారంటీలు ఇప్పటి వరకు ఏది కూడా నెరవేర్చలేదని అలాగే రైతులను నట్టేట ముంచిన కాంగ్రెస్ కు ఓటు వెయ్యొద్దని గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.ఇప్పటికీ ప్రజలందరూ బీఆర్ఎస్ వైపే ఉన్నారని వారికి మళ్ళీ ఒకసారి గుర్తుచేసి చెప్పాలని కార్యకర్తలను కోరారు, ఈ కార్యక్రమంలో ఎంపీపీ పొన్నమనేని బాలాజీ రావు, పిఎసిఎస్ ఛైర్మెన్ జూపల్లి సందీప్ రావు, మాజీ మార్కెట్ ఛైర్మెన్ బుర్ర శ్రీనివాస్, కన్వీనర్ దీకొండ భూమేష్, తాళ్లపెల్లి మనోజ్ గౌడ్,ఆయా గ్రామాల మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, గ్రామ శాఖ అధ్యక్షులు,బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# "కారు" దిగి "చెయ్యి" అందుకుంటున్న నాయకులు కార్యకర్తలు

**వొడితల ప్రణవ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి భారీగా వలసలు**

జమ్మికుంట,మే5( ప్రజా జ్యోతి): హుజురాబాద్ నియోజకవర్గంలో భారీ ఎత్తున టిఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు కారు దిగి చెయ్యిని అందుకుంటున్నారు. ఆదివారం జమ్మికుంట మున్సిపల్ పరిధిలో గల కొత్తపల్లి అంబేద్కర్ కాలనీ నుండి సుమారు 200 మంది కార్యకర్తలు నాయకులు స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండటం రాబోయే రోజుల్లో రాహుల్ గాంధీ ప్రధాని కావడం తథ్యం అని నమ్మిన ప్రజలు రాష్ట్రం అభివృద్ధి చెందాలని దానితోపాటు హుజురాబాద్ నియోజకవర్గం కూడా అభివృద్ధి చెందాలంటే తప్పకుండా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని అని నిర్ణయించుకున్న కార్యకర్తలు ప్రజలు నాయకులు భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీలోకి వస్తున్నారు. మరో పక్క



రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ కార్యకర్తల సంక్షేమమే లక్ష్యంగా తనదైన శైలిలో నియోజకవర్గంలో అన్ని తానై కార్యకర్తలను నాయకులను సమన్వయ పరుస్తూ పార్టీ అభివృద్ధికి విశేష కృషి చేస్తున్న నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ మరింత పుంజుకోవడం కనిపిస్తుంది. ఈ క్రమంలోనే జమ్మికుంట మున్సిపల్ కౌన్సిలర్ కుతాడి రాజయ్య ఆధ్వర్యంలో సుమారు 50 మంది నాయకులు కార్యకర్తలు ఆదివారం ప్రణవ్ బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీకి అన్ని సామాజిక వర్గాల నుండి మద్దతు సంపూర్ణంగా లభిస్తుందని స్వచ్ఛందంగా బీసీలు, ఎస్సీలు ఎస్టీలు అందరు కూడా కాంగ్రెస్ పార్టీలోకి రావడానికి సుముఖంగా ఉన్నారని కౌన్సిలర్ కుతాడి రాజయ్య నాయకులు బొడికల సమ్మయ్య అన్నారు. ఆదివారం హుజురాబాద్ ఎల్ఐసి బ్రాంచ్ అసిస్టెంట్ మేనేజర్ బోడికల సమ్మయ్య తన అనుచరులతో కలిసి ప్రణవ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని ముఖ్యంగా మంచికి మారుపేరైన వొడితల ప్రణవ్ సమక్షంలో పనిచేయడం సంతోషంగా ఉంటుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట కౌన్సిలర్లు పొన్నగంటి మల్లయ్య రావికంటి రాజకుమార్ తదితరులు ఉన్నారు. పార్టీలో చేరిన వారు బోడికల సమ్మయ్య, పల్లపు పోశెట్టి, బోడికల మల్లయ్య, బోడికల రాజయ్య, బోడికల నరేందర్, ప్రణయ్, వినయ్, యుగంధర్, విజయ్, సుమన్, శ్రీనివాస్, రాజు, రాజేష్, సాయి, చిలుక చక్రి, మల్లమ్మ ,ప్రసాద్, శ్రీ కళ, రాజబాబు తదితరులు ఉన్నారు.

## కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంటేనే పేద కుటుంబాలకు న్యాయం ఎమ్మెల్యే విజయ రమణారావు



సుల్తానాబాద్ మే 4( ప్రజా జ్యోతి) కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఏకకాలంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు ఆదివారం సుల్తానాబాద్ పట్టణ కేంద్రంలోని మార్కండేయ కాలనీ అశోక్ నగర్ లో గడపగడపకు తిరుగుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలను ప్రజల వివరిస్తూ పెద్దపల్లి పార్లమెంటు అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంటేనే పేద కుటుంబాలకు న్యాయం జరుగుతుందని వర్షాకాల పంట నుండి రైతులకు 500 రూపాయలు బోనస్ చెల్లిస్తామని తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి పేద మహిళ బ్యాంకులో లక్ష రూపాయలు వేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు తప్పకుండా నెరవేరుస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో. ,అంతటి అన్నయ్య గౌడ్, టౌన్ అధ్యక్షులు అబ్బాయి గౌడ్, సుల్తానాబాద్ పట్టణ ఛైర్మన్ గాజుల లక్ష్మి రాజమల్లు,కౌన్సిలర్ చింతల సునీత రాజు దున్న పోతుల రాజయ్య, సాయిరి మహేందర్, ,సింగిల్ విండో ఛైర్మన్ చీగిరి శ్రీనివాస్, కుమార్ కిషోర్, పల్లె సురేష్, అమీర్షెట్టి తిరుపతి,ఆసిఫ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి బీసీల రాజకీయ మేదోమథన సమావేశంలో పాల్గొన్న జిల్లా బీసీ నాయకులు

ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో: హైదరాబాద్ లో జరిగిన రాష్ట్రస్థాయి బీసీల రాజకీయ మేదోమథన సమావేశంలో జిల్లా బీసీ నాయకులు పాల్గొన్నారు. ఆదివారం బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుల్కచర్ల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ పాల్గొని మాట్లాడుతూ దేశంలో బీసీ కులగణన చేపట్టి జనాభా దామాషా ప్రకారం చట్ట సభల్లో రిజర్వేషన్లు అమలు చేసే పార్టీకే మద్దతు ఇస్తామని చెప్పారు.గత 10 సంవత్సరాలుగా ఓబీసీకి చెందిన ప్రధానమంత్రి ఉన్నా కూడా బీసీలకు ఓరుగపెట్టింది ఏమి లేదని కానీ ఆర్థికంగా వెనుకబడిన అగ్రవర్ణాల వారికి రిజర్వేషన్లు ఏర్పాటు చేశారని అన్నారు.కాబట్టి దేశ వ్యాప్తంగా బీసీల డిమాండ్లను పరిష్కరించే పార్టీకే ఈ ఎన్నికల్లో మద్దతు



ఉంటుందని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు నాగుల కనకయ్య గౌడ్ , జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్ల రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ , విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు నారోజు రాకేష్ చారి, రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు , జగిత్యాల జిల్లా అధ్యక్షుడు బ్రహ్మండబేరి నరేష్,మహిళా అధ్యక్షురాలు గంగం జలజ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ తోనే సామాజిక న్యాయం



ఇల్లంతకుంట మే 5 (ప్రజా జ్యోతి) కాంగ్రెస్ తోనే అన్ని వర్గాల ప్రజలకు సామాజిక న్యాయం చేకూరుతుందని మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని అనంతరం, చిక్కుడువాని పల్లె, రామోజీపేట, పెద్ద లింగాపూర్, దాచారం, సిరికొండ ,అనంతగిరి గ్రామాలలో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ప్రచార నిర్వహించారు. ప్రచారంలో భాగంగా ఓటర్లను ఇంటింటికి వెళ్లి కలిసి కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలను తెలియజేశారు. పార్లమెంటరీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రమణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాఘవరెడ్డి, మానకొండూరు నియోజకవర్గం అధికార ప్రతినిధి పసుల వెంకటి, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు అనంతగిరి వినయ్ కుమార్, మాజీ ఎంపీపీ గుడిసే ఐలయ్య యాదవ్ ఎంపీటీసీ కరివేద స్వప్న కరుణాకర్, కిసాన్ సెల్ పాశం రాజేందర్ రెడ్డి, నాయకులు ఏం రాజు , ప్రదీప్ రెడ్డి, ఒగ్గు రమేష్, అంతగిరి బాల పోచయ్య, అవారు బాలయ్య, మామిడి రాజల్లం, మహేందర్, ఐరెడ్డి మహేందర్ రెడ్డి, ఆనంద రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ బోల్తా పడి ముగ్గురు మహిళలు మృతి పలువురికి గాయాలు



సుల్తానాబాద్ మే 4( ప్రజా జ్యోతి) మియాపూర్ గ్రామంలో ఘోర ప్రమాదం. ట్రాక్టర్ బోల్తా పడి ముగ్గురు మహిళలు అక్కడికక్కడే మృతి పలువురికి తీవ్రగాయాలయ్యాయి సుల్తానాబాద్ మండలంలో మియాపూర్ గ్రామంలో ఈ ఘటన జరిగింది. మక్కా చేసులో పనులు పూర్తి చేసుకొని తిరిగి ఇంటికి వస్తుండగా ట్రాక్టర్ బోల్తా పడింది. ట్రాక్టర్ లో ప్రయాణిస్తున్న బేతి లక్ష్మి(52), మల్యాల వైష్ణవి(31), పోచంపల్లి రాజమ్మ (54) అక్కడికక్కడే మృతి చెందారు. మృతులంతా చిన్న బొకూర్ గ్రామానికి చెందిన వారిగా గుర్తించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు. ప్రమాద ఘటనపై దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై శ్రవణ్ కుమార్ తెలియజేశారు

## వొడితల ప్రణవ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు



జమ్మికుంట, మే5( ప్రజా జ్యోతి ): రాష్ట్రంలో అధికార పగ్గాలు చేపట్టి ఇచ్చిన హామీలు నెరవేస్తున్న కాంగ్రెస్ పనులను చూసి జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డు అంబేద్కర్ కాలనీకి చెందిన 100మంది బిఆర్ఎస్ నాయకులు జమ్మికుంట మున్సిపాలిటీ కౌన్సలర్ పోనగంటి మల్లయ్య ఆధ్వర్యంలో హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ సమక్షంలో బి ఆర్ ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ లో చేరగా ప్రణవ్ వారికి పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు.. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీ లో చేరిన సీనియర్ నాయకులు గుల్లి ప్రతాప్, అడ్వాకేట్ కనుకం తిరుపతి మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల లోపే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చి తన మాటను నిలబెట్టుకుంటుందని అదే విధంగా నియోజకవర్గం ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ కార్యకర్తల సమస్యలు తెలుసుకొని ఎప్పటికప్పుడు వారికి అండగా నిలుస్తున్నారని నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడుతున్నారని వారి నాయకత్వంలో పనిచేయడం సంతోషంగా ఉందని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు ని గెలిపించుటకు అహర్నిశలు పాటుపడతామని పార్టీ అభివృద్ధికి తోడ్పడుతామని ఈ సందర్భంగా తెలిపారు..ఈ కార్యక్రమంలో వడ్లూరి శ్రీనివాస్, ఇల్లందుల శ్రీనివాస్, భద్రయ్య, సంపత్, దేవేందర్, కిషోర్, ఉదయ్, మహేష్, రాజు, జగన్, సతీష్, సృజన్, వెంకటేష్, కిషోర్, సంపత్, యశ్వంత్, ప్రేమ్ సాగర్, అభిరామ్, తదితరులు సుమారు 100మంది బిఆర్ఎస్ పార్టీ కి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకొని పార్టీలో చేరారు..



## పద్మశాలి ఆత్మీయ సమ్మేళనంలో జీవన్ రెడ్డికి ఓటు వేయాలని శపథం

జగిత్యాల టౌన్, మే 5 (ప్రజాజ్యోతి): జగిత్యాల పట్టణంలోని ఆత్మరావ్ ఫంక్షన్ హాలుల్లో పద్మశాలి ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. నిజామాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా టీ. జీవన్ రెడ్డి పోటీ చేయడంతో పట్టణంలోని ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ కు ఓటు వేయాలని అభ్యర్థించారు. అనంతరం ఆత్మారావ్ పంక్షన్ హాలు ల్లో ఏర్పాటు చేసిన పద్మశాలి ఆత్మీయ సమ్మేళనంలో పద్మశాలి ఆత్మబందువులు కలసికట్టుగా జీవన్ రెడ్డికి ఓటు వేయాలని శపథం చెశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే వీరవత్తిని అనిల్ కుమార్, మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతిలక్ష్మణ్, మాజి మున్సిపల్ చైర్ పర్సన్ తాటిపత్రి విజయ లక్షి , గిరి నాగభూషణం, సింగం గంగాధర్, సింగం భాస్కర్, కౌన్సిలర్లు హనుమండ్ల జయశ్రీ, గుర్రం రాము, అల్లే గంగా సాగర్, శ్రీనివాస్, నందయ్య, పద్మశాలి సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి



ఇల్లంతకుంట మే 5 (ప్రజా జ్యోతి) జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని టి యు డబ్ల్యూజే హెచ్ 143 రాష్ట్ర ఉపాధ్యక్షుడు లాయక్ పాషా అన్నారు. మండల కేంద్రంలో టీయూడబ్ల్యూజే హెచ్ 143 జర్నలిస్టులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ యూనియన్లతోనే జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. యూనియన్ సభ్యులందరూ రాష్ట్ర కమిటీ నిర్ణయానికి కట్టుబడి ఉండాలని అన్నారు. త్వరలోనే జిల్లా కమిటీనీ ఏర్పాటు చేసుకుందామని, జిల్లా మహాసభలు నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. యూనియన్ బలోపేతం కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. త్వరలోనే మండల నూతన కమిటీని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వేములవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎండి రఫీక్, స్థానిక ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బొల్లం పరుశురాం, ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులు గుర్రాల మోహన్ , సభ్యులు మామిడి కమలాకర్, జంగిటి శ్రీను, తిరుపతి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మోసపూరిత మాటలు నమ్మొద్దు



ఇల్లంతకుంట మే 5 (ప్రజా జ్యోతి) కాంగ్రెస్ పార్టీ మోసపూరిత మాటలు నమ్మొద్దని రైతుల సంక్షేమానికి పాటుపడిన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ ను కారు గుర్తుపై ఓటు వేసిగెలిపించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా జెడ్పి వైస్ చైర్మన్ సిద్ధం వేణు అన్నారు . మండలంలోని పోత్తూరు గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని ఇంటింటా ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు కదురు శేఖర్, ఎంపీటీసీ పట్నం అశ్విని శ్రీనివాస్,తాజా మాజీ సర్పంచ్ సిద్ధం శ్రీనివాస్, బండారి పరశురాముల గౌడ్,రవీందర్ రెడ్డి ,కదురు రవి, పట్నం స్వామి,గుంటి ఆంజి, నరసయ్య, దయ్యాల మల్లేశం, ఆంజనేయులు, వేణు, శ్రీనివాస్,మహేందర్, సతీష్,రాజు, గుంటి మధు బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా మున్నూరు కాపు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం

మెట్ పల్లి ప్రతినిధి మే 05 ( ప్రజా జ్యోతి) : మెట్ పల్లి పట్టణం విధాత ఫంక్షన్ హాల్ లో ఆదివారం మున్నూరు కాపు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఘనంగా జరిగింది.మున్నూరు కాపు ఆత్మీయ సమ్మేళనంలో కుల బాంధవులు ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి , వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్పు ఆది శ్రీనివాస్ హాజరైనారు.ఈ సందర్భంగా వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్పు ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారం రాగానే మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేసిందని కాంగ్రెస్ ప్రభుత్వమేనని పేర్కొన్నారు. దీని ద్వారా మన పిల్లలకు అలాగే ఈ కార్పొరేషన్ ద్వారా మనకు కేటాయించిన డబ్బులు మున్నూరు కాపు బాంధవులకే వర్తిస్తదని అన్నారు. అలాగే కాంగ్రెస్ అన్ని హామీలు నెరవేరుస్తుందని మన ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి చాలా మంచివారని మన ప్రాంతం పట్ల పట్టు ఉన్నవారని, రాజకీయ అనుభవం ఉన్నవారు కాబట్టి తప్పకుండా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలన్నారు. బిజెపి వారు రాముడు



అక్షింతలు ఇంటింటికి పంపిందని అది ఓటు రాజకీయ కోసమే అని అన్నారు. రాముడు ప్రతిష్ట కాకముందు అక్షింతలు ఎలా పంచుతారని అన్నారు, అనంతరం ఎమ్మెల్సీ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల పక్షపాతి అలాగే మున్నూరు కాపులు చాలామంది వ్యవసాయం ఆధారపడి ఉన్నారని అలాగే రైతులకు 2 లక్షల రుణా మాఫీ చేస్తుందని, ప్రతి మున్నూరు కాపు ఆనందపడేది మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయడమని, సీఎం రేవతి రెడ్డి ఈ సభ తరపున కృతజ్ఞత తెలుపుతున్నానని.కార్పొరేషన్ ద్వారా మున్నూరు కాపులకు అభివృద్ధి చేకూరుస్తుందని రుణ సౌకర్యం అన్ని విధాల కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి పనులు చేస్తుందని ఆరు గ్యారెంటీ అమలు చేస్తుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో ప్రాజెక్టులు నిర్మించారన్నారు. రైతుకు మద్దతు ధర కాకుండా 500 బోనస్ వచ్చే సంవత్సరం ఇస్తుందన్నారు. ధర్మపురి అరవింద్ వల్ల పసుపు బోర్డు రాలేదని మీరు గ్రహించి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి నన్ను ఎంపీగా గెలిపిస్తే కోరుట్ల నియోజకవర్గం అలాగే జిల్లా అభివృద్ధి చేస్తానని అన్నారు .ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జ్ నర్సింగారావు ,కొమిరెడ్డి కరం, కొమిరెడ్డి విజయ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు జెట్టి లింగం, శీలం వేణు, డాక్టర్ వెంకటి, ఆకుల లింగారెడ్డి ,సింగిల్ విండో సొసైటీ చైర్మన్ కొమిరెడ్డి తిరుపతి రెడ్డి ,కొట్టాల రవి, షాకీర్, దుర్గం రాజు, జెట్టి లక్ష్మణ్, కొక్కుల పురుషోత్తం, ఓంకారి గంగారెడ్డి ,గగన్ పటేల్, కందుల శ్రీనివాస్, గాజా రాజారెడ్డి, చెన్నూరు నిర్మల మండల మహిళా అధ్యక్షురాలు తదితర మున్నూరు కాపు సంఘ సభ్యులుకులబాంధవులు పాల్గొన్నారు .

## టీ జీవన్ రెడ్డి గెలుపు కొరకు కాంగ్రెస్ నాయకుల ముమ్మర ప్రచారం



మెట్ పల్లి ప్రతినిధి మే 05 ( ప్రజా జ్యోతి) : నిజామాబాద్ కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డి గెలుపు కొరకు మెట్ పల్లి బస్ డిపో ఆటో స్టాండ్ యూనియన్ సభ్యులతో పాటు ఎన్ఎస్ఎఫ్ ఆటో యూనియన్ సభ్యులు, సెంట్రింగ్ యూనియన్ సభ్యులతో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు పలు సంఘాల గౌరవ అధ్యక్షుడు పూదరి నర్సాగౌడ్, న్యాయవాది రాష్ట్ర గౌడ కన్వీనర్ చర్లపల్లి ఆనంద్ గౌడ్ ల ఆధ్వర్యంలో భారీ ఎత్తున ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీ జీవన్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపిస్తే నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ప్రజల కష్టాలు తెలిసిన మనిషని అందుకే అతన్ని గెలిపించి సత్తా చాటాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఆంజనేయ స్వామిని దర్శించుకున్న అడిషనల్ జడ్జి

మల్యాల, మే 5 (ప్రజా జ్యోతి) తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మల్యాల మండలం ముత్యంపేట గ్రామం కొండగట్టు ఆంజనేయస్వామిని ఆదివారం జగిత్యాల అడిషనల్ జడ్జి నారాయణ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయ అధికారులు వేద పండితులు వారికి ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం శాలువాతో సత్కరించి స్వామివారి ప్రసాదాన్ని అందజేసి ఆశీర్వదించారు.

## పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి

మంథని రూరల్, ఏప్రిల్ (ప్రజా జ్యోతి) : పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీగా గడ్డం వంశీకృష్ణను గెలిపించుకొని కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ కోరారు. ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మాత్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శీను బాబు ఆదేశాల మేరకు ఆదివారం మంథని మండలం భట్టుపల్లి, ఖాన్సాయిపేట గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పొందుపరిచిన సంక్షేమ పథకాలను వివరిస్తూ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీ కృష్ణను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను ఓట్లు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ప్రచార కమిటీ చైర్మన్ నర్సింగరావు, సీనియర్ నాయకులు పేరవేన లింగయ్య,



నూకల బానయ్య, కుడుదుల వెంకన్న, మహాదేవ్ బోగొండ రవి, కుడుదుల కోటయ్య, చంద్రు రాజమల్లు, సింగిల్విండో డైరెక్టర్ రావికంటి సతీష్ కుమార్, నాయకులు శ్రీనివాస్ సదువలి, కొండ మహేందర్, మధు, శంకర్, మంథని లక్ష్మణ్, గడ్డి కుమార్, పల్లా రాము,కనవేన మల్లేష్, రత్నాకర్, పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## గౌతమేశ్వర సాహితీ కళాసేవ సంస్థ వార్షికోత్సవ వేడుకలు



మంథని, మే (ప్రజా జ్యోతి) : శ్రీ గౌతమేశ్వర సాహితీ కళాసేవ సంస్థ నాల్గొవ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం మంథనిలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రముఖ కవి రచయిత దూడపాక శ్రీధర్ రచించిన నా హృదయాగ్రహారంలో, కల్వకోట ఉమాదేవి రచించిన ప్రేమతో నాన్నకు, తంగేళ్లపల్లి ప్రభాకర్ రచించిన కవన సరాగం పుస్తకాలను సాహితీ సంస్థ కార్యనిర్వాహక సభ్యులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలుగు రాష్ట్రాలలో వివిధ రంగాలకు చెందిన 50 మంది కవులు, కళాకారులు, మేధావులకు, విశిష్ట జాతీయ స్థాయి ప్రతిభ పురస్కారాలను అందజేశారు. మంథనిలో జానకి రామా కళ్యాణ వేదికలో సాహితీ కార్యక్రమం నిర్వహించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేసారు.

## ప్రభుత్వ విప్ ఆదిని కలిసిన విద్యార్థి సంఘాలు

**కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వెలిచాలకు విద్యార్థి సంఘాల మద్దతు**

వేములవాడ, మే 5, (ప్రజాజ్యోతి): వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు, రాజన్న సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్ ను యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి గుడిసె ప్రభాకర్ ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా పలు విద్యార్థి సంఘాల నాయకులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బహుజన సేన, భీమ్ ఆర్మీ, లంబాడి ఐక్యవేదిక, ఏఐఎస్ఎఫ్, ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం, టియన్ఎస్ఫ, కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చారు. ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ కరీంనగర్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావుని గెలిపించాలని సూచించారు. అనంతరం విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని రక్షించేందుకు, రాజ్యాంగ రక్షణలో భాగంగా బిజెపిని ఓడించేందుకు కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావును గెలిపించుకోవడమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు. భారత రాజ్యాంగాన్ని మార్చాలని లక్ష్యంతో మత రాజకీయం చేస్తున్న బిజెపిని ఓటు అనే హక్కుతో



ఓడించి సరైన బుద్ధి చెప్పాలని, ఇప్పుడు ఉన్న పరిస్థితులో రాజ్యాంగన్ని రక్షించుకోవాలంటే కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావాలని యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బహుజన సేన జిల్లా అధ్యక్షులు జింక శ్రీధర్, భీమ్ ఆర్మీ జిల్లా అధ్యక్షులు దొబ్బల ప్రవీణ్ , లంబాడి ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు భుక్య నరేష్ నాయక్, టీఎన్ఎస్ఎఫ్ కరీంనగర్ పార్లమెంట్ అధ్యక్షులు మోతే రాజిరెడ్డి, ఏఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అంగూరి రంజిత్, ఎస్సీ, ఎస్టీ విద్యార్థి సంఘ నాయకులు కుమ్మరి దేవదాస్, వివిధ విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఇంటింటి ప్రచారం కాంగ్రెస్ పార్టీ

గంభీరావుపేట మే 5 ( ప్రజా జ్యోతి):గంభీరావుపేట మండల కేంద్రం తో పాటు గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వెలిశాల రజేందర్ రావు చేయి గుర్తు పై ఓటేసి గెలిపించాలని ప్రచారం కొనసాగిస్తున్న గంభీరావుపేట మండల గజసింగారం గ్రామ అధ్యక్షుడు బొండ్ల సత్తయ్య మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు పంతం సురేష్ కాంగ్రెస్ నాయకులు జిల్లా శ్రీనివాస్ బాలయ్య ముచ్చ ఆనందం సతీష్ రామ చంద్ర నారాయణలు పాల్గొన్నారు.

## నేడు జమ్మికుంట కు రానున్న తమిళనాడు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు అన్నమలై

**బిజెపి నాయకులు గట్టు సాయిరాం**



జమ్మికుంట, మే5( ప్రజా జ్యోతి): పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కరీంనగర్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ ఎన్నికల ప్రచారం లో భాగంగా జమ్మికుంట పట్టణా నికి నేడు తమిళనాడు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు అన్నమలై రాను న్నారని బిజెపి నాయకులు గట్టు సాయిరాం తెలిపారు..పార్ల మెంట్ ఎన్నికల్లో బండి సంజయ్ కుమార్ ని గెలిపించుటకు యువతని,కార్యకర్తలని, ప్రజలని కలవడానికి వస్తున్నారు..దే శంలో నరేంద్ర మోదీ చేస్తున్న అభివృద్ధి ప్రపంచ వ్యాప్తంగా అందరూ చూస్తున్నారు... అలాంటి నరేంద్రమోడీ గెలిపించు కోవాలని యువతకు పిలుపు నివ్వడానికి వస్తున్నారని పెద్ద ఎత్తున యువత కార్యకర్తలు పాల్గొనాలని పిలుపునిచ్చారు..

## ఎంపీపీ వేధింపులపై చర్యలు తీసుకోవాలి




మంథని రూరల్, ఏప్రిల్ (ప్రజా జ్యోతి) : పెద్దపల్లి జిల్లా మంథని నియోజకవర్గం ముత్తారం మండలం ఎంపీపీ జక్కుల ముత్తయ్య వేధిస్తున్నాడని సీతంపేట గ్రామానికి చెందిన అన్నం రాయమల్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం మంథని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తన భూమికి సంబంధించి గౌరవ హై కోర్టు నుండి ఆదేశాలు ఉన్నప్పటికి ఎంపీపీ తన భూమిలో వ్యవసాయం చేయకుండా అడ్డు పడుతూ తనపై కేసులు పెట్టి వేధి స్తున్నాడని రైతు ఆరోపించారు. తన నుండి కొంత నగదు అప్పుగా తీసుకున్న ఎంపీపీ మొత్తం నగదు ఇప్పటికీ ఇవ్వలేదని, అడిగితే నాపై బెదిరింపు చర్యలకు పాల్పడుతున్నాడని వాపోయారు. తన భూమికి సంబంధించిన అన్ని ఆధారాలు ఉన్నట్లు పేర్కొన్నారు. సంబంధిత అధికారులు తక్షణం తనకు న్యాయం చేయాలని అన్నం రాయమల్లు విజ్ఞప్తి చేశారు.

## రాజ్యాంగ వ్యతిరేక బిజెపి బీఆర్ఎస్ పార్టీలను ఓడించండి

**తెలంగాణ జన సమితి**
**కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి కంతి మోహన్ రెడ్డి**



మెట్ పల్లి ప్రతినిధి మే 05 ( ప్రజా జ్యోతి) : రాజ్యాంగ వ్యతిరేక పార్టీలైన బిజెపి టిఆర్ఎస్ పార్టీలను చిత్తుచిత్తుగా ఓడించాలని తెలంగాణ జన సమితి కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జి కందిమోహన్ రెడ్డి అన్నారు ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ కి మద్దతు గా కరపత్రం ఆవిష్కరించి మాట్లాడారు.నిజామాబాద్ కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి టి. జీవన్ రెడ్డి ని గెల్పించండని ప్రజలను ఆయన అభ్యర్థించారు. విభజన చట్టంలోని బయ్యారం ఉక్కు పరిశ్రమ,కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, తదితర హామీలను నెరవేర్చడంలో విఫలం అయిన బిజెపి బి ఆర్ఎస్, లకు ఓటు అడిగే నైతిక హక్కు లేదన్నారు. మతం పేరుతో ప్రజలని విభజించి ఓట్లు అడిగే నైతికత ఎవరికి లేదన్నారు.పదేళ్ల తర్వాత కేసీఆర్ కి ప్రజలు గుర్తుకు వచ్చారా అని ప్రశ్నించారు.పదేళ్ల బిజెపి టిఆర్ఎస్ పాలన లో ప్రజాస్వామిక వ్యవస్థలు కుప్ప కూలిపోయాయ న్నారు.ప్రజాస్వా మ్యాన్ని రక్షించుకునే బాధ్యత ప్రజలదేనని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసమే కాంగ్రెస్ కు టీజేఎస్ మద్దతును ఇస్తున్నాం అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకుంట శంకర్ గారు, రైతు నాయకులు రెబ్బటీ మల్లయ్య యాదవ్, ఇబ్రహింపట్నం మండల అధ్యక్షులు కంతి రమేశ్ , జగిత్యాల జిల్లా పి జె ఎస్ అధ్యక్షులు జిల్లాపెల్లి దిలీప్ కుమార్, కోరుట్ల నియోజక వర్గ అధ్యక్షులు వన్నెల శశి కుమార్, కోరుట్ల నియోజకవర్గ ప్రధానకార్యదర్శి మ్యాన సతీష్, టి జె ఎస్ నాయకులు లాడే రాజా రెడ్డి, కంతి సంజీవ్, మైనారిటీ నాయకులు రంజాన్, మణీదీప్ , రిజ్వాన్ , హైదర్, ఓద్దే రాజేందర్, బద్ది రాములు, గుమ్మడి నర్సయ్య, నాగుల పేట నారాయణ, నాచుపల్లి శ్రీను, నాచుపల్లి వినయ్, గజ్జ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# సంజయ్ కే మా ఓటు అంటూ మున్నూరుకాపుల ఏకగ్రీవ తీర్మానం

- **నేను మీరు తయారు చేసిన లీడర్ ను**
- **కరీంనగర్ పార్లమెంట్ అభివృద్ధి కోసం రూ.12 వేల కోట్లు తెచ్చిన..**
- **ప్రజల పక్షాన అలుపెరగని పోరాటం చేస్తున్నా..**
- **కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు రూ.వందల కోట్లతో ఓట్లు కొనాలనుకుంటున్నరు..**
- **నేను మీకోసం వందల కేసులు పెట్టినా భయపడకుండా పోరాడిన..**
- **బండి సంజయ్ కు ఆర్ఎంపీల మద్దతు..**
- **భారీ మెజారిటీతో గెలిపించాలని కోరిన బండి సంజయ్..**




ప్రజాజ్యోతి,కరీంనగర్,బ్యూరో:బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ కు నియోజకవర్గ పరిధిలోని గ్రామాల్లో పనిచేసే ఆర్ఎంపీలు, పీఎంపీ వైద్యులంతా ఈరోజు మద్దతు ప్రక టించారు. కరీంనగర్ లోని రాజశ్రీ గార్డెన్ లో జరిగిన గ్రామీణ ప్రాంత వైద్యుల ఆత్మీయ సమావేశంలో ఈ మేరకు బండి సంజయ్ కు మద్దతు తెలిపారు. ప్రజల పక్షాన పనిచేస్తూ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడటంతోపాటు ప్రజా సమస్యలపై అనేక పోరాటాలు చేస్తున్న బండి సంజయ్ ను గెలిపించా లని కోరారు. మరోవైపు కరీంనగర్ పరిధిలోని మున్నూరు కాపు సంఘం బండి సంజయ్ కు మద్దతు ప్రకటించింది. ఈరోజు కరీంనగర్ కాపువాడలో నిర్వ హించిన మున్నూరు కాపు సంఘం నాయకుల ఆత్మీయ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని 7 నియోజకవర్గాలకు చెందిన మున్నూరు కాపు ఓటర్లంతా బండి సంజయ్ కే ఓటేయా లని పిలుపునిస్తూ ఈ మేరకు ఏకగ్రీవ తీర్మానం చేశారు. మున్నూరు కాపు సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బొమ్మరాతి రామచంద్రం, ఆకుల యాదయ్య, తిరుమణి రాజేశం, కళ్యాణపు ఆగయ్య, గుగ్గిళ్లపు రమేశ్, దుగ్గ మహేందర్ రాకేశ్ తదితరులు ఈ మేరకు ప్రకటన విడుదల చేశారు. బొమ్మరాతి రామచంద్రం, ఆగయ్య, యాదయ్య మాట్లాడుతూ బండి సంజయ్ పక్కా లోకల్ అని, కరీంనగర్ అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో పనిచేస్తు న్నారని అభినందించారు. కాపువాడలో పుట్టి పెరిగిన బిడ్డ బండి సంజయ్ ను బంపర్ మెజారిటీతో గెలిపించు కునేలా ఇంటింటికీ ప్రచారం చేస్తామన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు వలస వాదులని, వారికి ఓట్లేయ డంవల్ల ఉపయోగం లేదని స్పష్టం చేశారు. కరీంనగర్ గురించి పట్టించుకోని వలసవాద అభ్యర్థులకు ఎందుకు ఓటేయాలని ప్రశ్నించింది. తొలుత మున్నూరు కాపు సమావేశంలో బండి సంజయ్ మాట్లాడుతూ కాపు సోద రులందరికీ ధన్యవాదాలు తెలిపారు. ''నేను ఇక్కడే పుట్టి పెరిగిన మీ బిడ్డను. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలే మీరే నా ధైర్యం. మీ అండతోనే కేసీఆర్ పై పోరాడి గద్దె దించిన. మీ ప్రోత్సహంతోనే కాంగ్రెస్ మోసాలను ఎండగడుతున్నా. మీరు వేసిన ఓటుతో కరీంనగర్ విలువ పెంచిన.''అని పేర్కొన్నారు. కరీంనగర్ లో తనను నేరుగా ఎదుర్కోలేని కాంగ్రెస్ నేతలు బీఆర్ఎస్ అభ్యర్థితో కుమ్మక్కై కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. అందులో భాగంగానే ఫోన్ ట్యాపింగ్ పైసలతో ఇతర పార్టీల కార్పొ రేటర్లను, ప్రజాప్రతినిధులను కొనుగోలు చేస్తున్నారని దుయ్యబట్టారు. ఫోన్ ట్యాపింగ్ పైసలతోనే వందల కోట్లు ఖర్చు పెట్టి ఓట్లను కొనుగోలు చేసేందుకు తెగబడుతు న్నారని వ్యాఖ్యానించారు.అనంతరం ఆర్ఎంపీల ఆత్మీయ సమావేశంలో బండి సంజయ్ మాట్లాడుతూ తనకు మద్దతిచ్చిన గ్రామీణ వైద్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు. ''కోవిడ్ టైంలో గ్రామాల్లో ప్రజల ప్రాణాలు కాపాడిన వాళ్లు ఆర్ఎంపీ, పీఎంపీ వైద్యులే. పేదలకు భరించగలిగే డబ్బుతోనే చికిత్స చేయగలిగే డాక్టర్లు మీరే. గ్రామాల్లో ఆరోగ్యకరమైన వాతావరణం ఉందంటే ఆర్ఎంపీ, పీఎంపీలే కారణం. గ్రామాల్లో ఆర్ఎంపీలు లేని సమాజాన్ని మనం ఊహించుకోలేం.''అని కొనియా డారు. ''ప్రజల కోసం పనిచేసే నాయకుడి పక్షాన ప్రచారం చేయాలని కోరుతున్నా. ప్రజల పక్షాన పోరాటాలు చేస్తూ అభివృద్ధి కోసం పాటుపడే అభ్యర్థిని గెలిపించాలని కోరుతున్నా. అందుకోసం మీరంతా ఐక్యంగా ఉంటూ కరీంనగర్ నుండి పోటీ చేస్తున్న ముగ్గురు అభ్యర్థులను బేరీజు వేసి మెరుగైన సమాజం కోసం పాటుపడే నాయకుడిని గెలిపించేందుకు క్రుషి చేయాలని విజ్ఞప్తి చేస్తున్నా. ఆర్ఎంపీలకు ఏ సమస్య వచ్చినా అండగా ఉంటూ ఆదుకోవడానికి నేను సిద్దంగా ఉన్నా.'' అని తెలిపారు.''నేను రూ.12 వేల కోట్లు తెచ్చిన. కానీ ఏం చేశావని మళ్లీ ప్రశ్నిస్తున్నారు. నేను చేసిన పనులను వాళ్లు చేసినట్లు చెప్పుకున్నారు.. కరీంనగర్ నుండి వరంగల్ రోడ్డు విస్తరణ పనులకు రూ.2 వేల కోట్లకుపైగా నిధులు నేను తీసుకొచ్చిన. ఎల్కతుర్తి నుండి సిద్దిపేట వరకు వందల కోట్ల నిధులు నేనే తెచ్చిన. సేతు బంధన్ పథకం కింద రూ.154 కోట్ల నిధులు నేను తీసు కొచ్చిన. కానీ సిగ్గు లేకుండా మేమే తెచ్చినట్లు బీఆర్ఎ సోళ్లు కొబ్బరికాయ కొట్టుకున్నరు. సీఆర్ఐఎఫ్ స్కీం కింద గ్రామాల మధ్య కనెక్టివిటీ రోడ్ల నిర్మాణం కోసం వందల కోట్లు నేనే తెచ్చిన. అయినా నామీద పోటీ చేసి డిపాజిట్లు కోల్పోయినా నాయకుడు ఇంకా సిగ్గు లేకుండా నయాపైసా నిధులు తేలేదంటూ నామీద మాట్లాడుతున్నడు.''అంటూ బీఆర్ఎస్ అభ్యర్థి వినోద్ కుమార్ ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు.

''మీరు ఎంపీగా నన్ను గెలిపించాక రాష్ట్రమంతా తిరిగి ప్రజా సమస్యలపై కొట్లాడిన. ప్రజా సంగ్రామ యాత్ర పేరుతో 1600 కి.మీలు పాదయాత్ర చేసి కష్టాల్లో ఉన్న ప్రజలకు అండగా ఉన్నా... నిరుద్యోగులు, ఉద్యోగులు, విద్యార్థులు, రైతుల పక్షాన ఉద్యమాలు చేసిన. నాపై రాళ్ల దాడి చేసినా, మా కార్యకర్తల తలలు పగలకొట్టినా, నాపై 109 కేసులు పెట్టినా... 2 సార్లు జైలుకు పంపినా భయ పడకుండా ప్రజల కోసం నిలబడి కలబడిన. మరి కాంగ్రెస్ నేతలు ఏం చేశారు? ఎన్నడైనా ఉద్యమాలు చేశారా?''అని ప్రశ్నించారు.

## వెలిచాల రాజేందర్ రావుకు మద్దతుగా బహుజన సేన ప్రచారం



వేములవాడ, మే 5, (ప్రజాజ్యోతి): చందుర్తి మండలం లోని సనుగుల, మల్యాల, మరిగడ్డ గ్రామాలలో బహుజన సేన రాజన్న సిరిసిల్ల ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో కరీంనగర్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి వేలిచాల రాజేందర్ రావును అధిక మెజారిటీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బహుజన సేన జిల్లా అధ్యక్షులు జింక శ్రీధర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని రక్షించేందుకు రాజ్యాంగ రక్షణలో భాగంగా బిజెపిని ఓడించేందుకు వేములవాడ నియోజ కవర్గ శాసనసభ్యులు, రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్ నాయకత్వంలో కరీంన గర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్రావు గెలి పించుకోవడమే ప్రధాన లక్ష్యంగా ప్రచార నిర్వహిస్తున్న మన్నారు. మత రాజకీయాలు చేస్తున్న బిజెపిని ఓడించి సరైన బుద్ధి చెప్పాలని పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలను కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బహుజన సేన జిల్లా అధ్యక్షుడు జింక శ్రీధర్,చందుర్తి మండల అధ్యక్షుడు ఆరెల్లి రాజు, నేదూరి వినయ్, ఎడపెల్లి సారీన్, ఆసంపెల్లి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి బహిరంగసభను విజవంతం చేయండి



మంథని, మే (ప్రజా జ్యోతి) : పార్లమెంట్ ఎన్నికల ప్రచారం లో భాగంగా మంగళవారం పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలో నిర్వహించ నున్న బహిరంగ సభను విజవంతం చేయాలని బిజెపి పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మంథనిలో ఏర్పాటు చేయనున్న భారీ బహిరంగ సభ కు ముఖ్య అతిధిగా రాజస్థాన్ ముఖ్య మంత్రి భాజన్ లాల్ శర్మ హాజరౌతున్నారని, ఈ సభకు బిజెపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అదిక సంఖ్యలో తరలి వచ్చి విజయ వంతం చేయలని చంద్రుపట్ల సునీల్ రెడ్డి కోరారు.

## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఓటు బ్యాంకు రాజకీయం

**బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డబోయిన గోపి**




సిరిసిల్ల, మే 5, (ప్రజాజ్యోతి): బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఓటు బ్యాంకు రాజకీయం చేస్తున్నారని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డబో యిన గోపి అన్నారు. కేటీఆర్ సిరి సిల్లలో ఎన్నికల ప్రచారంలో బాగంగా పర్యటిస్తు ప్రధానిపై, కేంద్రంపై చేసిన వాఖ్యలకు కౌంటర్ గా సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో ఆదివారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10 ఏళ్లుగా అధికా రంలో ఉన్నప్పుడు ఎం చేశావని కేటీఆర్ ను ప్రశ్నించారు. ప్రచారం లో బాగంగా ప్రజల తెలిపిన సమస్యలను కేటీఆర్ పరిష్కరించాలని, దేవాలయం భూముల కబ్జాకు ప్రయత్నించిన వారిపై చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎమ్మెల్యే కేటీఆర్ అల్లాహ్ అక్బర్ అంటే కడుపు నిండదని, జీసస్ అంటే కడుపు నిండదని ప్రచారంలో కేటీఆర్ ను ఒక్కసారి అనమనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ధూమాల శ్రీకాంత్, వట్నాల శేఖర్, పల్లికొండ నరసయ్య, సోక్కి శ్రీనివాస్, ల్యాగల భాగయ్య, పట్టెం మహేష్, పిల్లి రాజు, వెలిశాల అభినయ్, బుప్ప మహేందర్, వెలిశాల అజయ్, వద్నాల రాము, వద్నాల మధు, సిద్ధి దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ లోకి గంగుల కమలాకర్ మైనార్టీ యువసేన



కరీంనగర్, మే 5, (ప్రజాజ్యోతి): పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ కు బిగ్ షాక్ తగిలింది. గంగుల కమ లాకర్ మైనార్టీ యువసేన దళం కాంగ్రెస్ లో చేరింది. ఆదివారం మానకొండూరు ఎమ్మెల్యే, డీసీసీ ప్రెసిడెంట్ కవంపల్లి సత్యనారాయణ క్యాంపు కార్యాలయంలో యువసేన అధ్యక్షుడు ఎండీ సర్వర్ అలీ ఆధ్వర్యంలో 60 మంది డివిజన్ ప్రెసిడెంట్లు, 200 మంది కార్యకర్తలు పార్టీలో చేరారు. వీరికి కండువాలు కప్పి కవంపల్లి సాధారంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారికి అండగా ఉంటామని కవంపల్లి తెలిపారు. పార్టీలో చేరిన వారిలో అఫ్రోజ్, ఇస్మాయిల్, ఫెరోజ్, ఉస్మాన్, అజీమ్, రఫీఖ్, నయీమ్, జమీల్, ముక్తార్, ఖదీర్ తదితరులు ఉన్నారు.